:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 04.03.2023 ::

:: గానం : శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్ - తి.తి.దే. ఆస్థాన విద్వాంసులు ::

01. పల్లవి : అతిసులభం బిదె శ్రీపతి శరణము అందుకు నారదాదులు సాక్షి ।
ప్రతిలేదు ఇదియే నిత్యానందము బహువేదంబులె ఇవే సాక్షి ॥

॥ అతిసులభం ॥

02. చరణం : వేసరకుమీ జీవుఁడా వెదకి వెదకి దైవమును ।
ఆసపాటుగా హరి ఉన్నాఁడిదె అందుకుఁ ప్రహ్లాదుఁడు సాక్షి ।
మోసపోకుమీ జన్మమా ముంచిన అనుమానములను ।
సేసిన భక్తికిఁ చేటు లేదు ఈ సేఁతకెల్ల ధ్రువుఁడే సాక్షి ॥

॥ అతిసులభం ॥

03. చరణం : తమకించకుమీ దేహమా తగు సుఖ దుఃఖంబుల నలసి ।
అమితము నరహరి కరుణ నమ్మితే అందుకు అర్జునుఁడే సాక్షి ।
భ్రమయకుమీ వివేకమా బహు కాలంబులు ఈఁదీఁది ।
తమితో దాస్యము తను రక్షించును దానికి బలీంద్రుఁడే సాక్షి ॥

॥ అతిసులభం ॥

04. చరణం : మరిగి వుండుమీ ఓ జిహ్వా మరి శ్రీ వేంకటపతి నుతులు ।
అరయఁగ నిదియే ఈడేరించును అందుకు వ్యాసాదులే సాక్షి ।
తిరుగకుమీ విజ్ఞానమా ద్రిష్టపు మాయలకును లోఁగి ।
సరిలేదు ఇతని పాదసేవకును సనకాదుల బ్రదుకే సాక్షి ॥

॥ అతిసులభం ॥

\- - -